మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం

- పాలమూరు ప్రాజెక్టుతో వేసవిలోనూ జలకళ సంతరించుకునేలా చేస్తాం
- ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



బొడ్రాయి ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 24 ప్రభాత వార్త :** త్వరలో పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం పనులు పూర్తి చేసి కోటకదిర సహా ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు పుష్క లంగా సాగునీటిని అందిస్తామని రాష్ట్ర ఎక్సై జ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ పేర్కొ న్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోటకదిర గ్రామంలో నూతనంగా నిర్మించిన కోట మైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయాల ప్రారంభోత్స వం,విగ్రహాల ప్రతిష్టాపన, బొడ్రా యి పున: ప్రతిష్ట కార్యక్రమాలకు మంత్రి సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. మొదట గ్రామ పొలిమేర నుంచి మంత్రి దంపతులను గ్రామస్తులు భారీ ఊరేగింపుగా స్వాగతం పలికారు. కోటమైసమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి బోనాలతో బొడ్రాయి వరకు సాగిన ఊరేగింపులో పాల్గొన్నారు.బొడ్రాయి ప్రతిష్టా పన అనంతరం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో కలిసి కొద్దిసేపు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొ న్నారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాల యం వద్ద గ్రామస్తులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఒకప్పుడు గ్రామంలో ఉపాధి అవకాశాలు లేక అనేక మంది వలసలు వెళ్లే వారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత వలసలు వెళ్లిన వారంతా తిరిగి వచ్చారని తెలిపారు. గ్రామాలుకళకళలాడుతున్నాయన్నారు. తాగు నీటికి ఇబ్బందులు పడిన దుస్థితి నుండి నేడు శ్రీశైలం నుంచి కృష్ణానదిని తీసుకువచ్చి శుద్ధమైన మిషన్ భగీరథ జలాలను అందిస్తున్నా మన్నారు. మన్యంకొండ దేవాలయం వద్ద ఒక ప్పుడు కనీస వసతులు ఉండేవి కాదని ఇప్పు డు అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. త్వరలో రోప్‌వే, హరిత హోటల్, ఏసి కళ్యాణ మండ పం అందుబాటులోకి వస్తాయన్నారు సమీ పంలోని హైవే పక్కన నిర్మించిన రెండు పడక ల గదులను త్వరలోనే లబ్దిదారులకు అందిస్తా మన్నారు. మౌలిక వసతులు, అన్ని రకాల సౌకర్యాలను కల్పించడంవల్ల భూముల విలు వలు అమాంతం పెరిగాయని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరికి సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నా మన్నారు. అభివృద్ధి నిరోధకుల పట్ల ప్రజలం తా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, సర్పంచ్, రమ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్లు నర్సింహులు, మండల కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, మన్యంకొండ దేవాలయం ట్రస్టు బోర్డు సభ్యుడు రాజేందర్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# రేపటి నుంచి రైతుబంధు

- ఉమ్మడి జిల్లాలో 11,24,633 మంది రైతులు..
- అందనున్న రూ.1256.16 కోట్ల పెట్టుబడిసాయం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు
- ఈనెల 19 వరకు డిజిటల్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు అర్హులు
- తొలకరి పలకరింపుతో సాగు పనుల్లో అన్నదాతలు



మహబూబ్‌నగర్ మండలంలో క్షేత్ర పర్యటనలో వ్యవసాయ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్24, ప్రభాతవార్త:** రైతుబంధు పథకం కింద పంట పెట్టు బడి సాయంగా ఎకరాకు రూ.5వేలు అందజేస్తున్న సర్కార్ మరోవిడుత పంపిణీకి చర్యలు చేపట్టింది. ఇప్పటికే 10విడుతలుగా ఆర్థికసాయం అందగా తాజాగా 11వ విడుత రేపటి నుంచి (సోమవారం) రైతుల ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయి. ఈనెల19వరకు డిజిటల్ పాస్ బుక్కులు పొంది కొత్తగా భూలావాదేవీలు జరిపిన రైతులకు కూడా సాయం వర్తించ నున్నట్లు అధికార యంత్రాంగం చెబుతున్నది. ఉమ్మడి జిల్లాలో 11,24,633 మంది రైతులకు పెట్టుసాయం కింద రూ.1256.16 కోట్ల రూపాయాలు ఖాతాల్లో జమ కాను న్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు తొలకరి కూడా జిల్లాను తాకడంతో రైతులు మరింత ఉత్సాహంగా సాగు పనుల్లో నిమగ్నమయ్యారు.

**తొలకరి పలకరింపు:** గత రెండు ఉమ్మడి జిల్లాను తొలకరి పలకరించింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల, నారాయణపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా కొన్ని ప్రాంతాల్లో 15-60మి.మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. గురువారం వరకు ఉక్కపోత, ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలు శుక్రవారం తేలికపాటు జల్లులు కురియడంతో కాస్త ఉపశమనం పొందారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సీసీకుంట,భూత్పూర్, మూసాపేట, మిడ్జిల్‌మండలాల్లో 8మి.మీ. వరకు వర్షపాతం నమో దైంది. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూడా పలు ప్రాంతాల్లో జల్లులు కురవ దంతో అన్నదాతలు దుక్కులుసిద్ధం చేసుకుని విత్తనాలువేసే పనుల్లో బిజీబిజీగా గడుపు తున్నారు.

**పెట్టుబడి సాయం ఇలా..:** సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు సాయం తో అన్నదాతలకు పెట్టుబడి కష్టాలు తప్పాయని చెప్పవచ్చు. గతంలో ఎరువువు, విత్తనాలు అని దళారులను, సేట్లను ఆశ్రయించడంతో తీసుకున్న అప్పుకు వడ్డీ కట్టలేక నానా ఇబ్బం దులు పడేవారు.2018నుంచి రైతుబంధు పథకం కింద పంట పెట్టుబడి సాయం అందిస్తూ అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిస్తూ రైతుబంధవుడిగానిలిచాడని అన్నదాతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఇందులో భాగంగాఈనెల26నుంచి పంటపెట్టుబడి సాయం ముందు గా ఎకరాలోపు ఉన్న రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. మరుసటి రోజు రెండు ఎకరాల లోపు ఉన్న రైతులకు అనంతరం మూడు ఎకరాలు ఇలారాజువారీగా రైతుబంధు సాయం అందనున్నది.



**ఉమ్మడి జిల్లా రైతుబంధు వివరాలు..**

| జిల్లా | రైతులు | సాయం(రూ.కోట్లలో) |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 2,33,832 | 230.85 |
| నాగర్‌కర్నూల్ | 3,54,654 | 377.47 |
| నారాయణపేట | 1,82,409 | 231.06 |
| వనపర్తి | 1,79,912 | 184.72 |
| జోగుళాంబ గద్వాల | 1,73,826 | 232.06 |

**కొత్తగా 20,230 మంది రైతులు..**

మహబూబ్‌నగర్ జిల్లాలో గత యాసంగిలో 2,03,639 మంది రైతులకు 219.70కోట్ల సాయం అందింది. గత యాసంగి రైతుబంధు సాయం అందిన తర్వాత 20,230 మంది రైతులు కొత్తగా పాస్‌బుక్కులు పొందారు. వారందరూ సంబంధిత ఏఈవోలకు పట్టాదారు పాస్‌బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్కు జిరాక్స్ ధ్రువపత్రాలను అందజేసి రైతుబంధు పొందాలి. గత యాసంగిలో రైతు బంధు పడ్డ వారు ధ్రువపత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. నూతనంగా పాస్‌బుక్కు పొందిన రైతులు మాత్రమే వివరాలు అందజేసి ప్రభుత్వ పంట పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



- వెంకటేశ్, జిల్లా వ్యవసాయ అధికారి, మహబూబ్‌నగర్

# నిరంకుశ పాలనకు చరమగీతం

- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎనుముల రేవంత్‌రెడ్డి

**అచ్చంపేట, జూన్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంతో పాటు అచ్చంపేట నియోజకవర్గంలో కొన సాగుతున్న నియంత పాలనను తరిమికొట్టి ప్రజలందరు సుఖ సంతోషాలతో మెలిగే విధంగా సముచిత స్థానం కల్పించి సమన్వయ పాలన తెచ్చుకునేందుకు ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపు తున్నారని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. వంగూరు మండలంలోని రంగాపూర్, ఉమ్మాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు క్యామ మల్లయ్య ఆధ్వర్యంలో, అచ్చంపేట మండలంలోని పల్క పల్లి గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మె ల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని, సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం మెరుగు పడుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయం ఆసన్నం కావడంతో అభివృద్ధి పనుల పేరిట పల్లెల వైపు పలకులు అడుగులు వేస్తున్నారే తప్ప గత నాలుగు సంవత్సరాల్లో చేపట్టని అభివృద్ధి ఆరు నెలల్లో ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. మరోసారి గద్దెనెక్కేందుకు ప్రజలను మభ్య పెట్టి మాయ మాటలతో మోసం చేసేందుకు పాలకులు పన్నాగం పన్నుతున్నారని అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు ఈ మాయ మాటలను తిప్పి కొటే ందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రానున్న ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అల్వాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# జ్ఞానవంతమైన విద్యను అందించాలి

## -నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న,
తరగతి గదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త:** తల్లిదం డ్రులు తమ పిల్లలకు ఆస్తులు అంతస్తుల కన్న ముఖ్యంగా జ్ఞానవంతమైన విద్యను అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం తిమ్మాజిపేట మండలంలోని పలు గ్రామా ల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలతో పాటు ఎదిరెపల్లి మన ఊరు- మన బడి పాఠశాలను ప్రారం భించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు సరిగ్గా చెప్పరనే అపవాదు, చాలా మంది తల్లిదం డ్రుల్లో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే జ్ఞానవంతమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందుతుందని, ఇది తెలియకనే చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివిస్తూ వేల రూ॥లు ఫీజులు చెల్లిస్తూ ప్రైవేటు పాఠశాలల్లో బట్టీ చదువులు తప్ప జ్ఞానవంతమైన విద్యను అందించడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో సమర్థమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పనిచే స్తున్నారన్నారు. వారి కృషి ఫలితంగానే ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నా యన్నారు. మంచి పాఠశాలలు, విద్యాబోధన వసతులు,మంచి ఆహారం ఉంటే విద్యార్థులు ఉత్సా హం చదువుకుంటారని చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ కరువవడంతో తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను ప్రైవేటుకు పంపిస్తున్నారని, వారి సంపాదన అంతా విద్య, వైద్యానికి ధారపోస్తున్నారని చెప్పారు. ఆదుస్థితి నుంచి విముక్తి కల్పిస్తే ప్రజలకు ఖర్చువడంతో పాటు వారి ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెరిగాయ న్నారు.ఆరోగ్యవంతమైన,జ్ఞానవంతమైన సమాజ నిర్మాణమవుతుందనే ఆలో చనలతో తాను రూ.15కోట్లు ఖర్చు చేసి4 ప్రభుత్వ పాఠశాలలనుకార్పొరేట్ స్థాయిలో బాగు చేశామన్నారు. ఇందు లో భాగంగా సుదీర్ఘ కసరత్తు అనంతరం మన ఊరు - మన బడి కార్యక్ర మానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం బడుల మార్పునకు నాంది అని చెప్పారు. ప్రజలు ఆశించిన విధంగా ప్రజా ప్రతినిధులు పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యాలయాల బలోపేతం ద్వారా కార్పొరేట్ విద్యా సంస్థలకు చెక్‌పెట్టొచ్చని వెల్లడించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. పాఠశాలల అభివృద్ధి, విద్యా ర్థుల భవిష్యత్తుకు బాటలు వేసినట్లు అవుతుందన్నారు. పాఠశాలలపై పెట్టేది ఖర్చు కాదని, పెట్టుబడి మాత్రమేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతా న్ని పెంచాలన్నారు.తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలు సుకున్నారు.పాఠశాలల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు స్వాగతాలు పలికి సన్మానించారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్ర మంలో జిల్లావిద్యాశాఖ అధికారిగోవిందరాజులు,ఎంపీపీరవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, తహసీల్దార్‌సరస్వతి, ఎంపీడీఓకరుణశ్రీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలకు హాజరైన జిల్లా జడ్జి



**నారాయణపేట ప్రతినిధి,జూన్ 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రటగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ కన్వీనర్ ఎం. బ్రహ్మానందం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శని వారం స్టేడియంలో 13,15,17,19 సంవత్సరాల లోపు బాలికలకు, సీనియర్ మహిళలకు టగ్ ఆఫ్ వార్ జిల్లా స్థాయి ఎంపికలకు ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా జడ్జి జి. శ్రీనివాసులు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మక్తల్‌లో జిల్లాస్థాయి క్రీడలను నిర్వహిస్తున్న రిటైర్డ్ పీఈటి బి. గోపాలం అభినందిస్తూ బాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తా యని, ఆరోగ్యంగా,ఆనందంగా, సంతోషంగా ఉండాలని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికై క్రీడాకా రులను అభినందించి రాష్ట్రస్థాయిలో రాణించాలని బాలికలకు తెలియజేశారు. తాడులాగుడు పోటీలలో జిల్లా నలుమూలల నుండి 150మంది బాలికలు పాల్గొన్నారని ఈ ఎంపికలలో క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన బాలికలను ఎంపిక చేసి హైదరాబాద్ గౌలిపుర ప్లే గ్రౌండ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాన్‌సింగ్, జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అధ్యక్షుడు సత్యఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పీఈటీలు అమ్రేష్, రమేష్‌కుమార్, శ్రీనివాసులు మెడల్స్‌ను అందజేసి అభినందించారు.

## ఖిల్లాలో కూపిలాగుతున్న..

# నిఘాధికారులు

- శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లులో విజిలెన్స్ అధికారులు తనిఖీలు
- గోదాముల వారిగా సీఎంఆర్ బియ్యం, రైస్ మిల్లు కరెంటు బిల్లుల ఆధారంగా విచారణ
- ఖిల్లాఘణపురం నుండి ఇటీవల తరలించిన వడ్ల లారీలపై సరిహద్దు చెక్ పోస్టు దగ్గర ఎంక్వైరీ
- విచారణ నివేదికను రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్... విజిలెన్స్ శాఖకు సమర్పించనున్న అధికారులు



ఖిల్లాఘణపురంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లులో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్, రెవెన్యూ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు



ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లు

**వనపర్తి ప్రతినిధి,జూన్24, ప్రభాతవార్త:** ఏ వ్యాపారం చేయా లన్నా పెట్టుబడి పెట్టాల్సిందే రూపాయి పెట్టుబడి లేకుండా పైసా ఖర్చు లేకుండా వ్యాపారం చేయడం అసాధ్యమనే విషయం అందరి కీ తెలిసిందే. కానీ కొందరు రైస్ మిల్లర్లు చేస్తున్న వ్యాపారం అందు కు పూర్తి విరుద్ధంగా ఉంది. రూపాయి పెట్టుబడి పెట్టకుండా కోట్ల రూపాయల బిజినెస్ చేస్తున్నారు. రైస్ మిల్లులో గుట్టలు గుట్టలుగా కనిపిస్తున్న ధాన్యపు రాశులు చూసి డబ్బులు పెట్టి కొన్నారు అను కుంటే తౌడులో కాలేసినట్లే..! ఒక మాటలో అది సీఎం కేసీఆర్ భాషలో చెప్పాలంటే నెత్తి వాళ్లది కాదు కత్తి వాళ్లది కాదు.. ప్రజా ధనంతో వ్యాపారం చేస్తు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను బురిడీ కొట్టి స్తూ కోట్లకు పడగలెత్తిన రైస్ మిల్లర్లు ఎందరో ఉన్నారు. ఒకప్పుడు దివాలా తీసిన రైస్ మిల్లర్లు ఇప్పుడు కోట్లకు పడగలు ఎత్తారంటే అడ్డగోలు దందానే కారణమని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గడిచిన ఐదారేళ్లుగా ధాన్యం సేకరణ అసాధారణ స్థాయిలో పెరి గింది. ప్రతి సీజన్‌లో లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర పౌరస రఫరాల సంస్థ కొనుగోలు చేస్తుంది. అట్టి వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చి ఎఫ్‌సిఐ, సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌కు ఇవ్వాల్సిన మిల్లర్లు అక్రమంగా దొడ్డిదారిలో ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యాన్ని కర్ణాటక, మహారాష్ట్ర, రాయచూర్ ప్రాంతాలకు రాత్రికి రాత్రే అక్రమంగా తర లించి కోట్ల రూపాయలు వెనకేస్తున్నారు. ఇక ప్రభుత్వానికి ఇవ్వా ల్సిన సీఎంఆర్ బియ్యం స్థానంలో నాణ్యతలేని రేషన్ రీసైక్లింగ్ బియ్యాన్ని కొనుగోలు చేసి గోదాములకు తరలించి చేతులు దులుపు కుంటున్నారు. ఇందుకు సివిల్ సప్లయ్ శాఖలో పనిచేసే కొందరు అధికారుల అండదండలు అక్రమ మార్గాన్ని ఎంచుకున్న కొందరు మిల్లర్లకుపుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును శనివారం సివిల్ సప్లయ్ విజిలెన్స్ అధికారులు డీఎస్పీ ప్రతాప్, తహసీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లులో ఉన్న వరి ధాన్యం బస్తాలను మిల్లులోని రికార్డులను సంవత్సరాల వారీగా పరిశీలించారు.స్టాక్ రికార్డులను తప్పులు లేకుండా ఉంచుకో వాలని రైస్ మిల్లర్‌కు సూచించారు. ఎఫ్‌సీఐకి తరలించే బియ్యం బస్తాలను లెక్కించారు.నాణ్యవంతమైన బియ్యాన్ని ఎఫ్‌సిఐకి తర లించాలని అన్నారు. మిల్లులో ఉన్న వరి ధాన్యం, బియ్యం నిల్వ లను సరిపోల్చుతూ తనిఖీలు నిర్వహించారు. రైస్ మిల్లు తనిఖీపై పత్రిక విలేకర్లు విజిలెన్స్ అధికారులను వివరణ కోరగా వార్తలు రాసి మిల్లర్లను అప్రమత్తం చేయవద్దని చెప్పడం కొసమెరుపు. రైస్ మిల్లు లో తనిఖీ చేసిన విజిలెన్స్ డీఎస్పీ ప్రతాప్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లు నుండి జిల్లాలోని ఏ ఏ గోదాములకు సీఎంఆర్ బియ్యా న్ని పంపడం జరిగింది..? సంబంధిత ఏసీకె నంబర్‌ల ఆధారంగా ఆ బియ్యాన్ని గోదాంలో పాస్ చేసిన టీఏ ఎవరు..? గత కొన్ని నెలల నుండిసంబంధిత రైస్ మిల్లుకు వచ్చిన కరెంటు బిల్లు వివ రాలు ఇటీవల ఖిల్లాఘణపురం మండల నుండి ఇతర ప్రాంతాలకు తరలించిన వరి ధాన్యం లారీల నెంబర్లు సీసీ పుటేజీల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టుల దగ్గర విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేయడంతో పాటు విచారణ నిర్వహించ నున్నారు.ఇటీవలఇదే రైస్‌మిల్లులో ఫోర్టుఫైడ్ రైస్ మిల్లును ఏర్పాటు చేసి,బాయిల్డ్ రైస్ మిల్లును ఏర్పాటు చేసినట్లు సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌కు వరి ధాన్యంకోసం దరఖాస్తు చేసుకున్నట్లు, బిజినపల్లి మండలం మంగనూరుకు చెందిన వరి ధాన్యం వ్యాపారికి ఈ మిల్లు నుండి ప్రభుత్వ వరి ధాన్యం విక్రయించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. పూర్తి నివేదికను సివిల్ సప్లయ్ కమిషనర్ కార్యాల యంతో పాటు రాష్ట్ర విజిలెన్స్ చీఫ్‌కు అందించే అవకాశం ఉంది. తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ నందకిషోర్ ఉన్నారు.



రైస్ మిల్లులోని గోదామును పరిశీలిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ నందకిషోర్



వనపర్తి జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు తరలివెళ్తున్న వరి ధాన్యం లారీ

# 10రోజులు.. 4835 మంది అభ్యర్థులు

- నిరంతరంగా కొనసాగుతున్న పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్
- పర్యవేక్షించిన మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల నిర్వహించిన రాత పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను గత పది రోజులుగా కొనసాగుతున్నది. శనివారం వెరిఫికేషన్ కేంద్రాన్ని ఎస్పీ నరసింహ పరిశీలించారు. టీఎస్ఎల్‌పీఆర్‌బీ నియమ, నిబంధనల మేరకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జూన్ 14నుంచి ప్రారంభమైన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ శనివారం వరకు జిల్లా పరిధిలోని 4835మంది అభ్యర్థులకుగానూ 4403మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారందరి ధ్రువపత్రాలు పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏవో రుక్మిణిబాయి, సాయుధ దళ డీఎస్పీ శ్రీనివాసులు, సూరింటిండెంట్ యహో వాదాస్, ఐటీసెల్, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ

● సీఎం కేసీఆర్ త్యాగ పురుషుడు : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



పశువైద్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్24, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలకు మహర్ధశ చేకూరుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొ న్నారు. శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ నియోజకర్గంలోని పలు మండలాల్లో తెల్కపల్లి మండలం వట్టీపల్లి గ్రామంలోని శ్రీకోదండ రామాలయ దేవాలయ పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా రీతికకు మంజూరైన రూ.74వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చిన్నారి కుటుంబ సభ్యులకు అందించారు. తిమ్మాజిపేట మండలంలోని గోరటి నుంచి బాజీపూర్ వరకు రూ.5కోట్ల 4లక్షలతో నిర్మించనున్న కొత్త బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. గుమ్మకొండ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరుచేసి పాఠశాల భవన నిర్మాణానికి మర్రి జనార్ధన్‌రెడ్డి భూమి పూజ చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో రూ.25లక్షలతో ప్రాథమిక పశువైద్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాటాడుతూ 2001 నుంచి 2014 వరకు కేసీఆర్ తెలంగాణ ఉద్యమం చేసి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టించి తెలంగాణనుసాధించిన మహాపురుషుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం బీఆర్ఎస్ అని, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టి గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. రైతన్న సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రైతు బంధు, రైతు భీమా, సకాలంలో ఎరువులు, ఉచిత విద్యుత్‌తో పాటు రైతు వేదికల నిర్మాణం చేపడుతూ దేశ చరిత్రలో రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. తాగునీటికి ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకం చేపట్టి ఇంటి ఇంటికి తాగునీరు అందిస్తూకృష్ణా, గోదావరిలను ఏకంచేస్తూ ప్రతి గుంటకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తున్నామన్నారు.



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెలు పట్టణాలను తలపించే విధంగా ప్రకృతి వనాలు, హిందు వైకుంఠదామాలు, వర్మి కంపోస్ట్ షెడ్‌లు, రైతు వేదికలతో పాటు గ్రామాలను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

### -ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీల నాయకుల చేరికలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం తెల్కపల్లి మండలంలోని వట్టీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగాత్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించనుందని, ప్రధానిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారికి త్వరలోనే బుద్ధి చెప్పి తరిమివేయడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారు సత్యనారాయణ, మల్లయ్య, శ్రీను, శేఖర్, శివ, మల్లయ్య, బి.లక్ష్మయ్య, శివ, రాముడు, వెంకటేశ్వర్‌రావు, నర్సింహ్మా, గణేష్, శివనాగులుతో పాటు మరికొంత మంది తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## ఘనంగా బొడ్రాయి పున: ప్రతిష్ట ఉత్సవాలు



బొడ్రాయి పండుగ వేడుకల్లో జలాధివాసం చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూన్ 24 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో ఈదమ్మ, కోట మైసమ్మ, బొడ్రాయి(నాభిశిల) దేవతల ఉత్సవాలు గత మూడురోజులు అంగరంగావైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా జలాధివాసం, దేవతామూర్తుల ఊరేగింపు, హోమాలు, ఇతర పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్య పూజల ద్వారా గ్రామాల్లో సుఖ సంతోషాలు వర్ధిల్లుతాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. బొడ్రాయి ప్రతిష్ట వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు అందించాలి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూన్ 24 ప్రభాతవార్త: ఐసీడీఎస్ రక్షణ నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలని జూన 16న అదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జీపు జాత కల్వకుర్తి పట్టణానికి శనివారం చేరుకోగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు స్వాగతం పలికారు. అనంతరం అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి అంజనేయులుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 30న జీపు జాత రంగారెడ్డి జిల్లాలో ముగుస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, ప్రాజెక్టులు తిరుగుతున్నామన్నారు. కేంద్రప్రభుత్వం 2018లో పెంచిన జీతాలను ఇప్పటి వరకు ఇవ్వడం లేదని, ఐసీడీఎస్ కేంద్ర ప్రభుత్వ స్కీం అని, దీనిని రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. 40 శాతం నిధులు ఐసీడీఎస్‌కు తగ్గించడంతో రాష్ట్ర ప్రభుత్వం జీతాలు ఇవ్వడంలో అనాసక్తితో ఉందన్నారు. జూలై 10న జిల్లా కేంద్రాల్లో నల్ల బ్యాడ్జీలతో 10 కిలోమీటర్ల పాదయాత్ర చేసి బ్లాక్ డే పాటించి కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ప్రజాఎక్ట కమిటీ కార్యదర్శి జయమ్మ, పద్మ, నిర్మల, విద్యావతి, కృష్ణవేణి, రేవతమ్మ, అలివేలు, శివలీల, మల్లమ్మ, సరిత, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

## మెటల్ రోడ్డు పనులకు రూ.2లక్షల చెక్కు అందజేత



రోడ్డు అభివృద్ధికి చెక్కు అందజేస్తున్న ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి

కల్వకుర్తి, జూన్ 24 ప్రభాతవార్త: కల్వకుర్తి మండల పరిధిలోని కుర్మిద్ద నుంచి కల్వకుర్తి మండల కేంద్రానికి మట్టి రోడ్డు గుంతలమయంగా మారడంతో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం రూ.2లక్షల చెక్కును ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు చేపట్టడమే ఫౌండేషన్ లక్ష్యమని, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు తమ ఫౌండేషన్ అన్ని విధాల ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శేఖర్‌ముదిరాజ్, కృష్ణారెడ్డి, యాదయ్యగౌడ్, శివకుమార్‌గౌడ్, బాల్ చెన్నయ్య, ఆంజనేయులు, శివ, జంగయ్యగౌడ్, రామన్‌గౌడ్, భీమ్లానాయక్, శంకర్, పెద్ద భీమ్లనాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నవ సంకల్ప సభను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మొగిలి దుర్గప్రసాద్, నీరుకంటి రాఘవేందర్‌గౌడ్

కల్వకుర్తి, జూన్ 24 ప్రభాతవార్త: కేంద్రంలో అధికారం చేపట్టిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, నీరుకంటి రాఘవేందర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుర్గప్రసాద్, రాఘవేందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న నవ సంకల్ప సభకు జాతీయ అధ్యక్షులు జేపీ.నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలుఅధిక సంఖ్యలోపాల్గొని నవ సంకల్పన సభను విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, రవి గౌడ్, వివేకానంద, హరికృష్ణ శర్మ, విజయ్, నరేష్‌గౌడ్, బాబీదేవ్, సంపతి శేఖర్‌రెడ్డి, శివ, బాలస్వామి, శ్రీకర్, నవీన్ తదితరులు ఉన్నారు.

## సీజేఆర్‌కే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వీపనగండ్ల, జూన్24, ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గడ్డుకాలంలో ఉన్న నాటి నుండి నేటి వరకు పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన టీపీసీసీ సభ్యుడు కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మండల కేంద్రంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ప్రస్తుత కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఆనాడు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరపున గెలిపించుకునేందుకు తీవ్రంగా కష్టపడ్డామని కానీ హర్షవర్ధన్‌రెడ్డి పార్టీని వీడి వెళ్లడం జరిగిందన్నారు. ఆ తరువాత నియోజకవర్గంలో ఇబ్బందుల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీని చింతలపల్లి జగదీశ్వర్ రావు తన భుజాలపై వేసుకుని నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీ బలోపేతం కోసం ఎంత కృషి చేశారని అన్నారు. కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కొత్తగా పార్టీలో చేరే వారికి ఇస్తే తామంతా చూస్తు ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, భాస్కర్‌రెడ్డి, రాముడు, బుజ్జన్న, లక్ష్మి నరసింహ, రమేష్, విష్ణు, సహదేవుడు, రామకృష్ణ, గణేష్, ఆంజనేయులు, శ్రీకాంత్, లక్ష్మణ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై షీటీం అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న షీ టీఎం మెంబర్ వెంకటయ్య

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త: బాలికల వేధింపులపై సైబర్ నేరాలపై షీటీం బృందం తెల్కపల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గౌరెడ్డిపల్లిలో షీ టీఎం మెంబర్ వెంకటయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో చేపడుతున్న మోసాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, సైబర్ వలలో చిక్కుకోకూడదని, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ జిల్లాలో ఉన్న షీ టీం బృందం ప్రభుత్వ విద్య సంస్థలలో ఈవ్‌టీజింగ్‌పై రక్షణ కొరకు షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఎలాంటి వేధింపులకైనా గురవుతున్న బాలికలైన, మహిళలైన షీ టీమ్స్‌ను వినియోగించుకోవాలని, మహిళలు బాలికలు నిర్భయంగా ముందుకు రావాలని, వేధింపుల నుంచి బయటకు రావాలన్నారు. 8712657676 లేదా 100 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, ఉపాధ్యాయబృందం, ఉమెన్ హబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్వేత, షీటీం మెంబర్ వెంకట్‌నాయక్ పాండు, మౌనిక, పోలీసులు ఆంజనేయులు, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ, వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఉదయాస్తమాన సేవలు



నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూన్24 ప్రభాతవార్త: ఉదయాస్తమానం సేవా కార్యక్రమాల్లో భాగంగా వనిత గోల్డ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఈసీ అఫీసర్ జూలూరి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేద రైతుకు ఎరువులు ఒక ఎక్స్ మిలటరీ సైనికుడికి సన్మానం, బియ్యం ఇతర వస్తువులను అందించారు. ఆర్యవైశ్య మహిళాకు బియ్యం, నెలకు సరిపడ కిరాణం, బీదవారికి 20 మంది చీరలు 100 పడకల ఆసుపత్రి రామాపురం దగ్గర ఒక సిమెంట్ బెంచీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వనితా గోల్డ్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని, ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలన్నారు. కార్యక్రమంలో వాసవీ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ అర్థం శ్రీనివాసులు, జోన్ చైర్మన్ ఒరుగంటి కిశోర్ గుప్త, ఆర్యవైశ్య మహాసభ అదనపు కార్యదర్శి శ్రీధర్, వనితాక్లబ్ అధ్యక్షురాలు చిత్తనూరు శ్రీదేవి, సెక్రటరి గుడిపాటిరాధిక, ఇన్‌చార్జి ట్రెజరర్ లగిశెట్టి హారిక, విజయలక్ష్మి, మాధవి, మహేశ్వరి, సంఘం అధ్యక్షులు ఆకుతోట సుదర్శన్, శేషయ్య తదితరులు ఉన్నారు.

## సీవీ రామన్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

- బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గజరాజుల తిరుమలేష్
- సీవీ రామన్ కళాశాల వివాదం సోషల్ మీడియాలో చక్కర్లు



డీఐఈవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

వనపర్తి టౌన్, జూన్24, ప్రభాతవార్త: వనపర్తి పట్టణకేంద్రంలోని సీవీరామన్ కళాశాల యాజ మాన్యంపై చర్యలు తీసుకోండని బీజేవైఎం వనపర్తి పట్టణ అధ్యక్షుడు గజరాజుల తిరుమలేష్ శనివారం బీజేవైఎం ఆధ్వర్యంలో డీఐఈవో జాకీర్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ సీవీ రామన్ కళాశాల వివాదంలో ఉందని మొదటి సంవత్సరం అడ్మిషన్లు తీసుకోవడం లేదని ఆయన తెలిపారు. దీంతోపాటు ఈ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోవడం లేదనిఅన్నారు. దీంతోపాటు ఈ కళాశాలలో చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంపాఠాలు బోధిసానతరోలేదోనని అయోమయానికి గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆయన వివరిం చారు. వందలాది మంది విద్యార్థులకు తరగతులు ప్రారంభం అవుతున్న లెక్చరర్స్ విద్య అందిం చకపోగా వారు విద్యా వ్యవస్థకు దూరమైపోతున్నారని విద్య అందే విధంగా సీవీ రామన్ కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరోపక్క సీవీ రామన్ కళాశాల వివాదంలో ఉన్నది కావునా మొదటి సంవత్సరం అడ్మిషన్లు తీసుకోవడం లేదని దయచేసి విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని సీవీ రామన్ కళాశాల యాజమాన్యం సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.

## యోగాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



యోగాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం

పెద్దమందడి, జూన్24, ప్రభాతవార్త: మండల పరిధిలోని మనిగిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నో బ్యాగ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. 45 రోజుల పాటు యోగా కార్యక్రమాల పట్లఅవగాహన కల్పిస్తున్న వనపర్తి ఆవాజ్ రేడియో ఎఫ్ఎం డైరెక్టర్ ఖమర్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. యోగా అసోసియేషన్‌జనరల్ సెక్రటరీసుగుణ విద్యార్థులచే వివిధ యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు సినారె అవార్డు గ్రహీత సత్తార్ విద్యార్థులకు మోటివేషనల్ పాటలు, సినారె గజల్స్ పాడి వినిపించారు. నో బ్యాగ్‌నస డే సందర్భంగా ముఖ్య అతిథిగా సామాజిక సేవకులు డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ... శరీరంలో ఉండే అన్ని అవయవాలను యోగా కదిలిస్తుందని మనసును నియంత్రిస్తుందని విద్యార్థులు క్రమంతప్పకుండా యోగాచేయాలని సూచించారు. చదవాలి రా మనమంతా అని గాయకులు పెండం నాగరాజు విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరంఎంపీడీవో అఫ్జల్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండడానికి జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడానికి ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, మండల పరిషత్అభివృద్ధి అధికారిఅఫ్జల్, సామాజిక సేవకులు డాక్టర్ మురళీధర్, గాయకులు అబ్దుల్ సత్తార్, పెండెం నాగరాజు, యోగా అసోసియేషన్ సెక్రటరీసుగుణ, ఆవాజ్ రేడియో డైరెక్టర్ ఖమర్, రెహమాన్, ఉపాధ్యాయ బృందం నాగేశ్వరమ్మ, విష్ణువర్ధన్, సురేంద్రనాథ్, విజయ్ కుమార్, చంద్రకళ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మురళీధర్, ఎంపీడీవో అఫ్జల్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

### -ఎమ్మెల్యే ఆలకు సర్పంచ్, బాధితుల కృతజ్ఞతలు



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, జూన్ 24 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. వెంకటాయపల్లి గ్రామానికి చెందిన గురుబీరప్ప భార్య సంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. అయితే మృతురాలు సంజమ్మకు ప్రభుత్వం రూ.2లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపించింది. అట్టి చెక్కును అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, వెంకటాయపల్లి సర్పంచ్ సక్కరి అంజనేయులు, యంపీటీసీ జంగంపార్వతమ్మ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. దీంతో ఎమ్మెల్యే ఆలకు సర్పంచ్ సక్కరి అంజనేయులు, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ గెలుపు నా ఆశయం

### - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య



వీపనగండ్ల, జూన్24, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ వనపర్తి అసెంబ్లీ ఎల్‌డీఎం కోఆర్డినేటర్స్ వీపనగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోదల బీరయ్యను ఏఐసీసీ ప్రకటించింది. నాగర్‌కర్నూల్ పార్లమెంటరీలోని నియోజకవర్గాలకు బూత్ లెవెల్, తాలూకా స్థాయి నుండి జిల్లా స్థాయి విభాగాల్లో పార్టీని బలోపేతం చేయడం కోసం, ఎస్సి సెలెక్టెడ్ పార్లమెంట్ పరిధిలోని జనరల్ నియోజకవర్గంలో కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడం కోసం వనపర్తి నియోజకవర్గ లీడర్ షిప్ డెవలప్ మేనేజ్‌మెంట్‌గా వీపనగండ్ల మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ పేరును ప్రకటించడం జరిగింది. డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ మాట్లాడుతూ..నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అంటే పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని పార్టీలో నిరంతరం కష్టపడి పని చేసిన వారికి ఎప్పటికైనా పైస్థాయిలో గుర్తింపు ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలోవిద్యార్థి స్థాయినుండి పోరాటాలు చేసి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈ రోజు మండల స్థాయి నుండి ఏఐసీసీ స్థాయి వరకు నన్ను గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చిన రాజేష్ లిలోతియా ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు కారణమైన నన్నుగుర్తించినటువంటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు, ఎనుముల రేవంత్‌రెడ్డికి, నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవికి, ఏఐసీసీ కార్యదర్శి , క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ మంత్రి చిన్నారెడ్డికి , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోతప్పకుండా వనపర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాలతో పాటు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, బీఆర్ఎస్ పార్టీ ఓటమి తప్పదని వారు అన్నారు.

## బీజేపీ సంక్షేమ పథకాల కరపత్రాల పంపిణీ



వనపర్తి టౌన్, జూన్24, ప్రభాతవార్త: మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి 9 సం.లు అవుతున్న సందర్భంగా శనివారం వనపర్తి పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తు ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి పనులను నరేంద్రమోడీ 9 సం.లలోనే అభివృద్ధి పనులు చేసి చూపించారని ఆమె పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛ భారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉజ్వల యోజన స్కీం ద్వారా మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర లోన్స్ ద్వారా మహిళలకు రుణాలు అందించడం జరిగిందన్నారు. ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన వస్తుందని ప్రతి అంశాలను బీజేపీ కార్యకర్తలు, ప్రజలకు వివరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## పీయూ వీసీపై ఆరోపణలు అవాస్తవం

### - పీయూ నాన్ టీచింగ్ స్టాఫ్



మీడియా సమావేశంలో పీయూ నాన్‌టీచింగ్ స్టాఫ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్24,ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని పీయూ నాన్ టీచింగ్ స్టాఫ్ అన్నారు. పాలమూరు విద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వీసీ నుసిత్యం నాన్ టీచింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం వేతనాలు పెంచడానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో అనుమతి పొంది ఆర్థికశాఖ ఆమోదం కోసం ఫైల్ పంపించడం జరిగిందన్నారు. జీతాలు పెరిగే సమయంలో అవాస్తవాలు ప్రచారం చేయడం వల్ల నాన్ టీచింగ్ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్‌టీచింగ్ స్టాఫ్ ఉద్యోగ భద్రత, ఆర్డర్ కాపీలు కోసం కృషి చేస్తున్న వీసీపై ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. కార్యక్రమంలో నాన్‌టీచింగ్ ఉద్యోగ నేతలు కిరణ్‌కుమార్, సత్యం, యూసుఫ్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్, రమేశ్, నరేశ్, రాధా,కుమారి, శ్రీను,రామకృష్ణ,జగదీశ్, బల్లిక్, నర సింహ, ఆంజనేయులు, బాలకృష్ణ,శ్రీనాథ్, అమీర్ పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చర్లలకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) గెస్ట్ లెక్చరర్లుగా పని చేసేందుకు అర్హత మరియు ఆసక్తి ఉన్నవారి దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రవీందర్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ మేరజుల్లాఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలాసఫీ, సోషియాలజీ,సైకాలజీ,సైన్స్ అండ్ పెడగాజి, మ్యాథమెటిక్స్ అండ్ పెడగాజి, సోషల్ సైన్స్ అండ్ పెడగాజి, ఇంగ్లిష్,తెలుగు, కంప్యూటర్ ఎడ్యుకేషన్,విజ్యువల్ ఆర్ట్స్ అండ్ ఆర్ట్స్, హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌తోపాటు ఉర్దూ మీడియంలో సైన్స్ అండ్ పెడగాజి, ఫిలాసఫీ, సోషియాలజీ,మ్యాథమెటిక్స్ అండ్ పెడగాజి, సోషల్ సైన్స్ అండ్ పెడగాజి సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ,ఎంఈడీ అర్హత కలిగిఉండాలి.హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంపీడీ, అదేవిధంగా విజ్యువల్ ఆర్ట్స్‌కు పీజీ లేదా బ్యాచ్‌లర్ డిగ్రీ ఫైన్ ఆర్ట్స్,మ్యూజిక్,డ్యాన్స్,థియేటర్ మొదలుగునవిఅర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి,అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 30లోగా తమ దరఖాస్తులను విద్యార్థుల ధ్రవపత్రాలతో సహా డైట్ కళాశాలలో సమర్పించాలని సూచించారు పూర్తి వివరాలకు 9949993714 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## 27న ముట్టడి కార్యక్రమం పోస్టరు విడుదల



**నారాయణపేట ప్రతినిధి,జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికులు సుమారు 16 వేలమంది పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటికి త్రాగునీరు ఇవ్వాలనే మిషన్ భగీరథ విజయవంతం కావడానికి కార్మికులు తీవ్ర శ్రమ చేస్తున్నప్పటికి వారి శ్రమకు తగ్గ వేతనాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత కాంట్రాక్టర్లు ఇవ్వకుండా కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారని మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక నాయకులు ఆంజనేయులు, మహేష్, ఏజి భుట్టో విమర్శించారు. మక్తల్ పట్టణంలోని సత్యసాయి దేవాలయము ఆవరణలో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 27న ఇంజనీర్ ఇన్‌చీఫ్ (ఇఎన్‌సి) కార్యాలయం, ఎర్రమంజిల్ వద్ద తలపెట్టిన ముట్టడి కార్యక్రమం పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం, లక్ష్మయ్య, శ్రీనివాస్‌శెట్టి, శ్రీనివాస్, లక్ష్మికాంత్‌రెడ్డి, శివరాజ్, ఖాసిం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, జూన్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాలే పుల్లయ్య విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డిలు పరామర్శించారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి సమకూర్చిన రూ.5 వేలను మృతుడి కుమారుడు కుమార్‌కు మండల అధ్యక్షులు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్ గౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌నాయక్, కాలే వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య,పార్టీ నాయకులుమల్లయ్యతో పాటు తదితరులు ఉన్నారు. అదే విధంగా సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ పరామర్శించి మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**మూసాపేట,జూన్ 24 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలో గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. భూత్పూర్ మండలం అన్నాసాగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మూసాపేట గ్రామానికి చెందిన తిరుపతమ్మకు 98 వేలు, అశోక్‌కు 50 వేలు, కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తరుణ్‌గౌడ్‌కు 20 వేలు, నందిపేట గ్రామానికి చెందిన సుగుణకు 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మూసాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, మండల కో ఆప్షన్ ఎండి జమీర్, గోపని కొండయ్య, నాయకులు పాల్గొన్నారు.

## మంజూరు పత్రాలు అందుకున్న పూజారులు



**గండీడ్,జూన్ 24 ప్రభాతవార్త:** టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన దూప,దీప నైవేద్యం మంజూరు కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేచే మంజూరు పత్రాలను పూజారులు అందుకున్నారు. మంజూరైన దేవాలయాలలో 1 కంచింపల్లి ఆంజనేయస్వామిగుడి, 2 మహ్మదాబాద్ శివాలయం, 3 గుడిగ తండా ఆంజనేయస్వామి గుడి,4 ఎల్కిచెరువు తండా మొత్తం నాలుగు గుడులకు మంజూరు అయ్యాయి. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, పూజారులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితాలో చేర్చే బాధ్యత నాది

◆వాల్మీకి సోదరులకు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ హామీ

◆డికె అరుణను కలిసి ఎస్టీలో చేర్చడంపై చర్చించిన వాల్మీకి సోదరులు



వాల్మీకి సంఘం నాయకులతో మాట్లాడుతున్న డికె అరుణ



డికె అరుణకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,జూన్ 24 ప్రభాతవార్త:** బోయ వాల్మీకి సోదరులను ఎస్టీ జాబితాలో చేర్పించే బాధ్యత నాది..వాల్మీకి సోదరులందరు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసుకుంటే ఆ బహిరంగ సభలోనే సంబంధిత కేంద్ర మంత్రిచే హామీ ఇప్పించి ఎస్టీ జాబితాలో చేర్పిస్తానని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ వాల్మీకి సోదరులకు హామీ ఇచ్చారు. శనివారం డికె బంగాలో వాల్మీకి సోదరులు డికె అరుణను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారితో డికె అరుణ సుదీర్ఘంగా చర్చించి హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఒకసారి అసెంబ్లీలో తీర్మాణం చేసి వాల్మీకుల బిల్లులోనే మరొక రిజర్వేషన్లు కూడా కలిపి మోసం చేసిందని విమర్శించారు. ఈ ఏడాది కూడా వాల్మీకి సోదరులతో పాటు ఖైతి లంబాడి, వాలి కులాలను కూడా కలిపి బిల్లును కేంద్రానికి పంపారని అన్నారు. వాల్మీకుల ఓట్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం మీతో నాటకాలాడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తప్ప రాష్ట్రం చేయలేదని అన్నారు. గద్వాల అభివృద్ధి డికె అరుణతోనే సాధ్యమైందని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం కూడా తానే చేయిస్తానని ఇది నేను మనస్ఫూర్తిగా ఇస్తున్న హామీ అని ఆమె భరోసా కల్పించారు.గద్వాల నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న వాల్మీకులతో చర్చించి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసుకుని మీ డిమాండ్‌ను పెట్టాలని సూచించారు. ఈ సభకు సంబంధిత కేంద్ర మంత్రిని తీసుకువచ్చి పూర్తిహామీ ఇప్పిస్తామని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, కౌన్సిలర్లు గుర్రం నరసింహులు, సర్పంచ్ హన్మంతు, వాల్మీకి సోదరులు వైండింగ్ రాములు,దాసు, రామచంద్రుడు,నెమలి కంటిరామాంజి, సంఘాల నర్సింలు, ఉలిగేపల్లిసవరన్న, బాలు, తోట రాములు, మహేష్ నాయుడు, సద్దల్ రాములు, సురేష్, సుధాకర్‌నాయుడు,జమ్మన్న,రఘు తదితరులు ఉన్నారు.

## మౌలిక వసతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ కనీస వసతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎబివిపి నగర కార్యదర్శి వంశి డిమాండ్ చేశారు. శనివారం మక్తల్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలను ఎబివిపి సభ్యులు సందర్శించారు. పట్టణంలో శ్రీగీతం పాఠశాలలో విద్యార్థులకు సరిపడా కనీస వసతులు మంచినీటి వసతి ఏర్పరచాలని యాజమాన్యానికి సూచించారు. ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా పాఠశాలలో ఎలాంటి పుస్తకాలు ఇతరత్రా స్టేషనరీ క్రయ విక్రయాలు జరుపరాదని సూచించారు. మక్తల్‌లోనినోబుల్ టాలెంట్ స్కూల్ రాళ్లు,శిథిలాలతో నిండి ఉందని అది విషపురుగులకు నిలయంగా మారి విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ఆజాద్‌నగర్‌లో ఉన్న ఇక్రా స్కూల్‌లో విద్యార్థులకు కనీస తరగతి గదులు, ఆటస్థలం కూడా లేవని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు కూడా లేవని ఉన్న కొన్నింటిలో పరిశుభ్రత లేదని అన్నారు. మరికొన్ని పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు కూడా లేదని పాఠశాలల గుర్తింపు గడువు పూర్తయినా కూడా రెన్యువల్ చేసుకోలేదని అన్నారు. కొన్ని పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల భవనాలు వేర్వేరు చోట్లకు మారుస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేసుకుంటూ కనీసవసతులు కల్పించని పాఠశాలలఎన్‌ఓసి, గుర్తింపు రద్దు చేసిపాఠశాలలు సీజ్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్రకార్యవర్గ సభ్యులువినయ్,ఉపాధ్యక్షుడు పి.వినయ్,శరణ్,మహేష్ పాల్గొన్నారు.

## అవినీతి కేంద్రంగా ధరణి పోర్టల్

### - కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి నిఖిల్ ఆనంద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నిఖిల్ ఆనంద్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్24, ప్రభాతవార్త:** తెలంగాణలో అవినీతి పేరుకుపోయిందని, కేసీఆర్ వారి కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులకు రాష్ట్ర సంపదను దోచి పెడుతున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి నిచల్ ఆనంద్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దమ్ముంటే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని, అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపించాలన్నారు. ధరణి పోర్టల్ అవినీతికి కేంద్రంగా మారిందన్నారు.దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలు ఇచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కేసీఆర్‌వృథా చేస్తున్నారని ఆరోపించారు. కళాశాలలకు కేటాయించి స్థలాల్లో మార్కెట్లు నిర్మించడం ఎంతవరకు సమంజసమన్నారు. తొమ్మిదేండ్లలో బీసీలకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కేసీఆర్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కోట్ల రూపాయలు కేటాయించింది కేసీఆర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలో కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని, పాట్నా సమావేశంతో ఏం సాధించారో చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తారని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్‌పీ వెంకటేశ్, మాజీ మంత్రి పీచంద్రశేఖర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంజయ్య, నాయకులు తిరుపతి రెడ్డి, జడ్చర్ల కౌన్సిలర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## తెరాస పాలనలో విద్యారంగం విధ్వంసమైంది

●స్టేట్ వర్కింగ్ కమిటి మెంబర్ రాజు



మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

**గద్వాల ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జరుగుతున్న మూడు రోజుల విస్తారక్ యోజనలో భాగంగా గద్వాల జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్టేట్ వర్కింగ్ కమిటి మెంబర్ రాజు (ఉస్మానియా యూనివర్సిటీ) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేళ్ల తెరాస ప్రభుత్వ పాలనలో విద్యారంగం విధ్వంసమైందని పాఠశాల నుండి యూనివర్సిటీ స్థాయి వరకు అడుగడుగునా ప్రభుత్వ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో జరిగిన నష్టం ఊహకందనిదన్నారు. ఈ దశాబ్ద కాలంలో ప్రభుత్వం విద్యా రంగానికి అరకొర బడ్జెట్ కేటాయింపులు, బోధన, బోధనేతర నియామకాల భర్తీలో అలసత్వం, మౌలిక వసతుల కొరత ఇలాపలు అంశాల్లో ప్రభుత్వ అలసత్వం తెలంగాణ విద్యార్థుల పట్ల శాపమైందన్నారు.ఉద్యమ సమయంలో ఏళ్లపాటు అనేకమార్లు నాణ్యమైన విద్య అంటూ నినదించి అధికార పీఠమెక్కిన అనంతరం కెజి టు పిజి వరకు ఫీజుల మోతతో కార్పోరేట్ శక్తులు వేళ్లూనుకుని పోయాయన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఏ మాత్రం మౌలిక సదుపాయాలు, బోధన, బోధనేతర సిబ్బంది లేక వారికి ఇప్పటికి కూడా బుక్స్, యూనిఫాం రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల పాలైనా పట్టించుకునే నాధుడు లేడన్నారు. పెండింగ్‌లో ఉన్న 5300 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రియాంబర్స్‌మెంట్ ఈ ప్రభుత్వం విడుదల చేయని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాలను వందల కోట్లు ఖర్చుపెడుతుందని కాని ఈ రాష్ట్రంలో 4 కోట్ల ప్రజానీకం అయిన విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ది లేదన్నారు.విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా కన్వీనర్ సురేష్,గద్వాల టౌన్ సెక్రెటరీ గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అశోక్, విద్యార్థి నాయకులు వంశీ, నరేష్, తేజ, వెంకటేష్, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

## బిసిల విద్యాభివృద్ధి ప్రదాత సీఎం కెసిఆర్

### జోగులాంబ గద్వాల జిల్లాకు బిసి డిగ్రీ గురుకుల కళాశాలను ప్రకటించడం చాలా సంతోషకరం: బిఆర్ఎస్‌వి జోగులాంబ గద్వాల జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,జూన్ 24 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పిజి కళాశాలలో సీఎం కెసిఆర్ బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ దేశంలో బిసిల సమగ్ర అభివృద్ధికి కేరాఫ్ సీఎం కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో మరో 17 గురుకుల డిగ్రీ కళాశాలలను ప్రకటించి బిసిలపై ఉన్న గొప్పతనం మరొకసారి చాటిన సీఎం కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో మొత్తం డిగ్రీ గురుకుల కాలేజీలు 33కు చేరుకున్నాయని అన్నారు. కెసిఆర్ వల్లనే గురుకులాలు 19 నుండి 327 కు పెరిగిందని, వెనుకబడిన వర్గాల జీవితాలలో విద్య ద్వారానే సమూల మార్పులు వస్తాయని అన్నారు. దాదాపు మొత్తం బిసి గురుకులాల్లో 1,82,440 మంది విద్యార్థులు ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1000కి పైగా గురుకులాలను తీసుకొచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌దేనన్నారు. బడుగు, బలహీన వర్గాలకు విద్య కార్పోరేట్ స్థాయిలో అందించాలని ఒక సంకల్పంతో విద్యాభివృద్ధికి బంగారుబాట వేస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు విద్యార్థులు కిరణ్, ప్రవీణ్, చంద్రబాబు, మార్కండేయ, మద్దిలేటి, లక్ష్మి, సంధ్య, స్వాతి, శిరీష, విజయ్, మౌనిక పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయాలని రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్,జూన్ 24 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయాలని మక్తల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో అచల క్ష నాయకులతో జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటన శనివారం జరిగింది. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అవినీతి భాగోతాన్ని బయట పెట్టినందుకు ముదిరాజ్ సోషల్ మీడియా విలేఖరిని బంధించి చిత్రహింసలు పెట్టి అసభ్య పదజాలంతో దూషించినందుకు నిరసనగా ముదిరాజ్ ఐక్యవేదిక బిజెపి, కాంగ్రెస్ వామపక్షాలు పిడిఎస్‌యు,ఎబివిపి నాయకులుమద్దతు తెలపగా దాదాపు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.ముదిరాజ్ విలేకరిని అవమానకరంగా మాట్లాడిన కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక మక్తల్ స్టేషన్‌లో ఎస్సై విజయ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అచలపక్ష నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్



**అచ్చంపేట, జూన్ 24 ప్రభాతవార్త:** పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పదర మండల కేంద్రానికి చెందిన కొయ్యల భవాని అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.50లక్షల ఎల్‌ఓసీని శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారికి అన్ని విధాలు గా ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందని, వారికి మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసివారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తుందన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీకేజీతో బార్యభర్తలకు తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న యాదగిరి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త:** సిలిండర్ పైపు లీకేజీ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం చర్ల తిర్మలాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన ముచ్చనూరు తిరుపతమ్మ (30) రోజులాగే ఉదయం వంటగదిలో వంట చేస్తున్న క్రమంలో సిలిండర్ పైపు లీకేజీ కారణంగా ఇల్లంతా సిలిండర్ గ్యాస్‌తో నిండుకుపోయింది. కాగా అవగాహన రాహిత్యంతో పక్కనే ఉన్న కట్టెల పొయ్యి వెలిగించడంతో ఇల్లంతా గ్యాస్ వ్యాపించి అగ్ని ప్రమాదం సంభవించింది.ఈ ఘటనలో తిరుపతమ్మ మంటల్లో చిక్కుకుంది. అది గమనించిన భర్తయాదగిరి భార్యను కాపాడబోయి తనకు కూడా మంటలు వ్యాపించడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే స్థానికులు గుర్తించి ఆటోలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### -తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డిమాండ్

**దేవరకద్ర,జూన్ 24 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని దేవరకద్రకు చెందిన తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.దేవరకద్రలో శనివారం రాజమూరి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాలాడారు.జీఎస్ఆర్ టివి కెమెరామెన్ బండి అజేయ్ ముదిరాజ్ పట్ల పాడి కౌశిక్‌రెడ్డి ప్రవర్తించిన తీరును ముదిరాజ్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఓ ఎమ్మెల్సీ హోదాలో పాడి కౌశిక్‌రెడ్డి ప్రవర్తించిన తీరు అప్రజాస్వామ్యం అన్నారు.కావున ప్రభుత్వానికి ముదిరాజ్‌లపై ఏ మాత్రం అభిమానం ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వెంటనే పదవి నుండి ఆయనను తప్పించాలని ఆయన కోరారు.

## ట్రాక్టర్లకు అమర్చిన లౌడ్ స్పీకర్ల తొలగింపు



**అయిజ,జూన్ 24 ప్రభాతవార్త:** అయిజ పట్టణంలో లౌడ్ స్పీకర్లతో వెళ్తున్న ట్రాక్టర్లపై స్థానిక ఎస్సై నరేష్‌కుమార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాక్టర్లకు అమర్చిన లౌడ్ స్పీకర్లను తొలగించి ధ్వంసం చేశారు. అనం తరం ట్రాక్టర్ల డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మితిమీరిన వేగంతో నడపడం, ట్రాక్టర్లకు అమర్చిన లౌడ్ స్పీకర్ల ద్వారా డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని భారీ జరిమానా విధిస్తామని ట్రాక్టర్ల డ్రైవర్లకు సూచించారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ

**ధరూర్,జూన్ 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల హరిజన్ చెర్రీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పుస్తకాలను ఎస్ఎంసి ఛైర్మన్ సుజాతమ్మతో కలిసి పాఠశాల హెచ్ఎం రేవతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిశోర్‌చంద్ర విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం రేవతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందిస్తుందని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు

**పెద్దమందడి, జూన్24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో వాకిటి సవారయ్య భార్య అనారోగ్యంతో గత మూడు రోజుల క్రితం అకాల మరణం చెందింది. ఈ విషయాన్ని గ్రామ టీఎంఆర్ యువసేన నాయకుల ద్వారా తెలుసుకున్న పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు టీఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఆపదసమయంలో వారికిఆర్థిక సహాయం చేసినందుకు మృతురాలి కుటుంబ సభ్యులుఎంపీపీ మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం అందించిన వారిలో చాపలి రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పుటమోని నారాయణ, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, వడ్ల యాదయ్య చారి, కుమ్మరి బాలయ్య, పుటమోని రమేష్, కోట్ల కేశవులు గౌడ్, డీలర్ కురుమన్న సాగర్, కిషోర్, టీఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని శ్రశిత ను సన్మానించిన ఎంపీపీ మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, జూన్24, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 2వ వార్డుకు చెందిన రాజేష్ కుమార్ శెట్టి కుమార్తె శ్రశిత ఆల్ ఇండియా నీట్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరచడంతో పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి శనివారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాటాడుతూ... రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదివి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలనిఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జల్లాఘణపూర్ మాజీ జడ్పీటీసీ రమేష్‌గౌడ్, పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సత్యారెడ్డి, ఉద్యమకారుడు సతీష్ కుమార్, వెల్టూరు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఏదుట్ల జైపాల్‌రెడ్డి, పల్లె శ్రీనివాసులు, మన్యంకొండ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంపై ఫిర్యాదు

**వెల్దండ, జూన్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాలే పుల్లయ్య శుక్రవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడి కుమారుడు కుమార్ గ్రామానికి చెందిన మొకురాల రాములయ్యకు చెందిన వ్యవసాయ పొలంలోని బోరు కనెక్షన్ ఇవ్వడానికి మా తండ్రి కాలే పుల్లయ్యను తీసుకెళ్లారని, విద్యుత్ వైరు సరిచేస్తుండగా ప్రమాదానికి గురై మృతి చెందాడని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మాజీ ఎంపీటీసీకి పరామర్శ

**వెల్దండ, జూన్24 ప్రభాతవార్త:** మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. శనివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాసులు, భీమయ్యగౌడ్‌లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సుభాష్, సతీష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పాగుంట వెంకన్నస్వామి వారిని దర్శించుకున్న గద్వాల డీఎస్పీ

**కెటిదొడ్డి, జూన్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాగుంట వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం గద్వాల డీఎస్పీ ఎస్‌నిహెచ్ రంగస్వామి కుటుంబం సభ్యులతో కలిసి పాగుంట వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడం జరిగింది. పూజారులు, ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల ఎస్సై వి.వెంకటేష్, ఆలయ కమిటి సభ్యులు, వెంకటేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడి ఆవు మృతి

**వెల్దండ, జూన్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన గుత్తి రామకృష్ణ పాడి ఆవు శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షం కారణంగా పిడుగుపాటుకు గురై మృతి చెందినది. మృతి చెందిన పాడి ఆవు విలువ సుమారు రూ.50వేలు విలువ ఉంటుందని, జీవనోపాధి కల్పించే పాడి ఆవు మృతి చెందడం పట్ల బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 24 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంలా మారిందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరు అనారోగ్యం పాలు కావద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించే దిశగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్దిదారులకు 12,43,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ఆల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ గతంలో సీఎంఆర్ఎఫ్ మండలానికి ఒక చెక్కు కూడా అందిన దాఖలాలు లేవన్నారు. నేడు పార్టీలకతీతంగా నిరుపేదల ఆరోగ్యమే లక్ష్యంగా సర్కారు వేలాది మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తూ ఆర్థికంగా భరోసానిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 8 వేల మందికి పైగా ఎల్ఓసిలు అందజేసినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. గతంలో కేవలం ఎమ్మెల్యే బంధువులకు, ఎంపి బంధువులకు మాత్రమే ఎల్ఓసిలు ఇచ్చేవారని చెప్పారు. ప్రభుత్వం నుంచి సాయం అందిన ప్రతి ఒక్కరు సీఎం కెసిఆర్‌కు అండగా ఉండాలని, గ్రామాల్లో అందుతున్న సంక్షేమ పథకాలపై చర్చ జరపాలని కోరారు. ఎంపిటిసి రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి గుంత మౌనిక, దేవరకద్ర మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించడమే లక్ష్యం

**బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి**

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త:** 45 వేల రూపాయల వ్యయంతో మాద్వార్ గ్రామంలో నూతనంగా బోరు వేయడానికి మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాద్వార్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను త్వరలో నూతనంగా బోరు వేయించి శాశ్వత సమస్యకు పరిష్కారం చూయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన బోరుకు పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వర్కటంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపిటిసి గళ్ల రాములు, రాజేశ్వర్‌రావు, బాలరాజు, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పాఠశాలకు తాళం!

- పాఠశాలకు తాళాలు వేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు
- ఈ ఉపాధ్యాయుడు మాకు వద్దేవద్దు అంటున్న విద్యార్థులు, గ్రామస్తులు



పాఠశాలకు తాళం వేసిన దృశ్యం

**గద్వాల ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త :** బీసన్న అనే ఉపాధ్యాయుడు గత రెండు సంవత్సరాలు తానే స్వచ్ఛందంగా కొంకల గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించలేనని ఎంఈఓ ద్వారా ఇతర పాఠశాలకు డిప్యుటేషన్ వేయించుకున్నాడు. గతంలో పాఠశాలలో ఈ ఉపాధ్యాయుడు పని చేస్తున్నప్పుడు విద్యార్థులు ఎవరు కూడా ఈయనను చూసి భయపడి పాఠశాలకు వచ్చేవారు కాదు అందువలన తల్లిదండ్రులు భయపడి పాఠశాలకు తమ పిల్లలను పంపించకుండా ప్రైవేట్ పాఠశాలకు వెళ్లేవారు. ఈ ఉపాధ్యాయుడికి కళ్లు కనబడవు, చదువు చెప్పడం రాదు పాఠశాలలోని మిగతా ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేసేవాడు. ఈయన విధులు నిర్వహించిన ఆయా పాఠశాలలో తోటి ఉపాధ్యాయులతో గొడవలు పడి విద్యార్థులకు పాఠాలు చెప్పేవారు కాదు. ఈ ఉపాధ్యాయుడు ఏ ఊరిలో పని చేసిన గ్రామస్తులతో తోటి ఉపాధ్యాయులతో గతంలో చదివిన విద్యార్థులతో ఇతరత్రా సర్టిఫికెట్ కోసం వెళితే ఆయనకు అడ్మిషన్ రిజిస్టర్ చూడటం రాక సర్టిఫికెట్‌లు రాయలేక అనేక ఇబ్బందులకు గురి చేసేవారన్నారు. ఈ ఉపాధ్యాయుడు మా పాఠశాలకు రావద్దని ఆయన వస్తే పిల్లలను పాఠశాలకు పంపమని పాఠశాలు తాళాలు వేశారు. పై అధికారులు ఇతనిపై తగు చర్యలు తీసుకుని మా పాఠశాలకు రాకుండా చూడాలని గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరతున్నారు.

# మురుగు నీరు చెరువులోకి రానీయొద్దు : మంత్రి



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త:** మురుగునీరు ఆగకుండా చెరువులోకి రాకుండా రాకుండా కాలువుల ద్వారా నేరుగా దిగువకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు. శనివారం సాయంత్రంమహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ పనులను మంత్రి పర్యవేక్షించారు. అల్మాస్ ఫంక్షన్ హాల్ వద్ద జరుగుతున్న బ్రిడ్జిపనులను పరిశీలించి వెంటనేపూర్తి చేయాలని ఆదేశించారు. బఫర్ జోన్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎటువంటి నిర్మాణాలు జరగకుండాచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మంత్రి వెంటమున్సిపల్‌కమిషనర్ ప్రదీప్‌కుమార్, తాసిల్దార్ పార్థసారథి, పబ్లిక్‌హెల్త్ ఈఈ విజయభాస్కర్‌రెడ్డిఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

**పార్టీ కార్యకర్తకు మంత్రి అండ..** ఆపదలో ఉన్న కార్యకర్త కుటుంబానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అండగా నిలిచారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పెద్దబాయి కుర్మయ్యకు ఇన్‌ఫెక్షన్ సోకడం వల్ల కాలు తీయాల్సి వచ్చింది. ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందిన అనంతరం వైద్య ఖర్చులు భారంగా మారడంతో విషయాన్ని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి వైద్య ఖర్చులకు అవసరమైన రూ.50వేలు తన సొంత డబ్బులను అందించారు. భవిష్యత్తులో కుర్మయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరసానిచ్చారు. కార్యకర్తకు కష్టం వచ్చిందని తెలిసిన వెంటనే కడుపులో పెట్టుకుని చూసుకునే గొప్ప నాయకుడు మంత్రిగా తమకు అండగా ఉండడం తమ అదృష్టమని పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పాడికౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

- 24 గంటల్లో ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలి
- ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి నర్సింహులు ముదిరాజ్



పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ముదిరాజ్ జర్నలిస్టు సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 24 ప్రభాతవార్త:** జిఎస్ఆర్ టివి కెమెరామెన్ అజయ్ ముదిరాజ్‌ను అక్రమంగా కిడ్నాప్ చేసి కొడుతూ, బూతు మాటలు తిడుతూ హింసించి, దాడికి పాల్పడడమే కాకుండా సభ్య సమాజం తలదించుకునేలా ముదిరాజ్ కులాన్ని దుర్భాషలాడిన ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి ఉండాల్సింది శాసనసభలో కాదని ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి టి. నర్సింహులు ముదిరాజ్ అన్నారు. అజయ్‌పై దాడికి నిరసనగా ముదిరాజ్ జర్నలిస్టు సంఘం జిల్లా కమిటి నుండి మహబూబ్‌గర్ జిల్లా కేంద్రంలోని తెలంగాన చౌరస్తా వద్ద పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని, 24 గంటల్లో అతనిపై సీఎం కెసిఆర్ చర్య తీసుకోకపోతే ముదిరాజ్‌ల తడాఖా ఏమిటో ? రాష్ట్రవ్యాప్తంగా చూపిస్తామని అన్నారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఉద్యమం అంటే తెలియని మూర్ఖులు అమరవీరుల స్థూపాలను తాకే అర్హత లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నువ్వెక్కడ ఉన్నావో తెలుసా అని ప్రశ్నించారు. ముదిరాజ్‌లు అంటే చిన్నచూపు చూసే నీలాంటి రౌడీలకు త్వరలోనే సరైన బుద్ధి చెబుతామని హెచ్చరికలు జారీ చేశారు. జర్నలిస్టుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిచో కౌశిక్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉండి ఒక విడియో జర్నలిస్టును కిడ్నాప్ చేసి అతన్ని హింసించడం, కులాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడడం సబబు కాదని అన్నారు. ముదిరాజ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు చింతకాయల వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఆశన్న మాట్లాడుతూ అధికార మదంతో కన్నుమిన్ను కానకుండా సామాన్య ప్రజలను బాధ్యత గల జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. వెంటనే అతన్ని పదవి నుండి తొలగించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీని ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కౌశిక్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ముదిరాజ్ జర్నలిస్టు నాయకులుజర్నలిస్ట్‌సంఘాల నేతలు, మేధావులు పాల్గొన్నారు.

**హన్వాడలో:** హన్వాడ మండల ముదిరాజ్ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హన్వాడ మండల కేంద్రంలోని మండల పాయన్న చౌరస్తాలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తీరుకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హన్వాడ ముదిరాజ్ సంఘాల జేఏసీ నాయకులు శంకర్, బాలగోపి మేకల శివ, వేపూరు నరసింహ, పిట్లకేశవులు, సల్లోనిపల్లి రాములు, మద్రికాడి యాదయ్య, మేకల శ్రీనివాసులు, రాజు, పి. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్‌రెడ్డికి ప్రముఖుల ఘన నివాళి



**చిన్నచింతకుంట, జూన్ 24 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే కె. దయాకర్‌రెడ్డి అనారోగ్యంతో ఈనెల 31న మృతి చెందడంతో శనివారం తన స్వగ్రామమైన పర్కాపూర్‌లో ద్వాదశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ ఛైర్‌పర్సన్‌లు, ఎమ్మెల్యేలు, మాజీఎంపిలు, వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు హాజరై మాజీఎమ్మెల్యే దయాకర్‌రెడ్డికిఘన నివాళులర్పించారు. పోరాట పటిమతో బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాటం చేస్తూ వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న దయాకర్‌రెడ్డిని కోల్పోవడం ఎంతో బాధ కలిగించిందని దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు ఆలవెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్.రాజేందర్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలు గుర్తు చేసుకున్నారు. సమస్య సాధనకు పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసే నాయకుడు దయాకర్‌రెడ్డి అని మాజీ ఎంపిలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి జితెందర్‌రెడ్డి, మల్లురవి గుర్తు చేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఒబేదుల్లా కొత్వాల్, బాద్మి శివకుమార్, సుదర్శన్‌రెడ్డి, కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, ఎగ్గని నరసింహులు, ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, విండో ఛైర్మన్లు సురేందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డిలు పాల్గొని ఘన నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మక్తల్, దేవరకద్ర నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి వివిధ పార్టీల నాయకులు, దయాకర్‌రెడ్డి, అభిమానులు భారీగా హాజరై మాజీ ఎమ్మెల్యేకు ఘనంగా నివాళులర్పించారు.

## ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ

**అయిజ, జూన్ 24 ప్రభాతవార్త :** అయిజ, వడ్డేపల్లి, రాజోలి మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శనివారం మండలంలోని వెంకటపురం గ్రామంగల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆయా మండలాల ఉపాధ్యాయులకు మంల విద్యాధికారి బి. నరసింహ ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అయిజ, వడ్డేపల్లి, రాజోలి, మండలాలకు సంబంధిత ప్రాథమిక ఉన్నత పాఠశాల ట్యాబులు పంపిణీ చేసి వారికి ఇచ్చిన ట్యాబ్‌లో నంబర్‌ను ఆన్‌లైన్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సమన్వయ అధికారి 1, శాంతిరాజు, అయిజమండల నోడల్ అధికారి శివశంకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## అడవుల పునరుద్ధరణ భేష్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త :** కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్‌లో అటవీ శాఖ ద్వారా చేపట్టిన అటవీ సంరక్షణ చర్యలు బాగున్నాయని, జంగిల్ సఫారీ, వన్యప్రాణుల సంరక్షణకు సర్కార్ చేపట్టిన కార్యక్రమాలు భేష్ అని మహబూబ్‌నగర్ జిల్లా న్యాయమూర్తుల బృందం అభిప్రాయపడింది. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి ఎంకే పద్మావతి, సెకండ్ అడిషనల్ సీనియర్ జడ్జి ఆశాలత, ఎస్సీ, ఎస్టీ సెకండ్ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీదేవి, ఫోర్త్ అడిషనల్ జిల్లా జడ్జి పద్మ, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి ఫ్యామిలీ కోర్ట్ మరియు థర్డ్ అడిషనల్ జడ్జి సూర్యచంద్రులు కేసీఆర్ అర్బన్ ఎకో పార్కును సందర్శించి సఫారీ ద్వారా గోల్ బంగ్లాను సందర్శించారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ పార్క్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అడవుల సంరక్షణ పునరుద్ధరణ చేపట్టిన పనులను వివరించారు.

## దేవాలయ భూమి అన్యక్రాంతంపై ఫిర్యాదు

**వెల్దండ, జూన్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో వెలిసిన శ్రీ అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ భూమి అన్యాక్రాంతమవుతుందని గ్రామ సర్పంచ్ మైసయ్య, దేవాలయ సభ్యులు బాలస్వామి, కృష్ణారెడ్డిలతో కలిసి ఆలయ ఈఓ ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జబ్బు ఆంజనేయులు, జబ్బు మల్లయ్యలు దేవాలయానికి సంబంధించిన భూమి సర్వే నెం. 25లో25గుంటల భూమిని దేవాలయం కొరకు కొనుగోలు చేయగా, తదుపరి ధరణిలో వారి పేరిట ఉండటంతో తిరిగి అట్టిభూమినివిక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని, బాధితులపై చర్యలు తీసుకొని దేవాలయానికి భూమిని అప్పగించాలన్నారు.

## ధృవీకరణ పత్రాల పరిశీలన ముగిసింది

**గద్వాల ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త :** గద్వాల, వనపర్తి జిల్లాల ఎస్సై, కానిస్టేబుల్ స్థాయి పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారంతో ముగిసిందని జిల్లా ఎస్పీ కె. సృజన తెలిపారు. రెండు జిల్లాలకు సంబంధించి 4967 మంది అభ్యర్థులకు గాను 4405 మంది అభ్యర్థులు హాజరైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పరిశీలన కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సాయుధదళ డిఎస్పీ ఇమ్మానియేల్, కార్యాలయ ఏఓ సతీష్‌కుమార్, సూపరింటెండెంట్ నయీం, ఇంతియాజ్, ఇతర సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల నిలువు దోపిడీకి నలుగుతున్న కార్మికులు

**- ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్**



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

**వనపర్తి వైద్య విభాగం, జూన్24, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులు, కాంట్రాక్టర్ల నిలువు దోపిడీకి నలిగిపోతున్నారని ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. శనివారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ విభాగాల కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా కార్మికులు, ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల జీతాలపట్ల రాష్ట్ర ప్రభుత్వం పెంచినకొత్త వేతనాలనుపూర్తి స్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కరోనా లాంటి విపత్తులో ప్రాణాలకు తెగించి కార్మికులు రోగులకు సేవలు చేసి ప్రభుత్వానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చారని, ఇలాంటి కార్మికుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమచూపుతోందని విమర్శించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దోచిపెట్టే విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వమే నేరుగాకార్మికులకు వేతనాలుఅందించే నూతన కార్మిక పాలసీని తక్షణమే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి కార్మి కులకు కనీస వేతనం రూ.24వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించి 2022ఆగస్టునెల పెండింగ్ వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక:** వనపర్తి జీజీహెచ్ బ్రాంచ్ ఏఐటీయుసీ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంధం శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా రాజేష్, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా కళావతమ్మ, ఉపాధ్యక్షులుగా నరసింహ, నరేందర్, ప్రేమ్ కుమారి, సహాయ కార్యదర్శులుగా మోహన్, పార్వతమ్మ, భాగ్యమ్మ, కుమార్ , కోశాధికారులుగా శ్రీహరి, బి.లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా లింగం శెట్టి, శ్రీకాంత్, ఇందిరా శ్యాంప్రసాద్, మహేష్, మరో 23 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకుడు దేవానంద్, కార్మికులు, ఏఐటీయుసీ వనపర్తి జిల్లా నాయకులు రమేష్, సాయిబాబా, శాంతమ్మ, భరత్, శివశంకర్, అరుణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర డిగ్రీ గురుకుల మంజూరు పట్ల హర్షం

**ధరూర్, జూన్ 24 ప్రభాతవార్త :** మండలానికి మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాల మంజూరు చేయించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ప్రజాప్రతినిధులు జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి నజీమున్నిసాబేగం, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డిఆర్ విజయ్‌కుమార్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని ధరూర్, మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావుపూలె బాలుర డిగ్రీ గురుకుల కళాశాల మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జిఓ విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి సబితా ఇంద్రారెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ధరూర్ మండలప్రజానీకం, ప్రజాప్రతినిధుల తరపున ధరూర్ మండల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యే చర్యలు తీసుకుంటున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఈ ప్రాంత విద్యార్థులు, ప్రజల చిరకాల కోరికను తీర్చిన ఎమ్మెల్యేకు మండల ప్రజలు, జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## వడివడిగా సాగు పనులు.. వేగం పుంజుకున్న నైరుతి



విత్తనాలు విత్తుతున్న రైతులు

**చిన్నచింతకుంట, జూన్ 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో నైరుతి పవనాలు వేగం పుంజుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో వడివడిగా సాగు పనుల ముమ్మరం చేశారు. మండలంలో రెండు రోజులుగా నైరుతి రుతుపవనాలు రాకతో తేలికపాటి వర్షాలు కురవడంతో రైతులలో ఉత్సాహాన్ని నింపాయి. దీంతో విత్తనాలు వేసే పనులు రైతన్న బిజీ అయ్యారు. మెట్ట పంటలు వేసే రైతులు దుక్కిదున్నడం, అచ్చుతోలడం విత్తనాలు పెట్టే పనుల్లో నిమగ్నమయ్యారు. తొలకరి వర్షాలతో పత్తి విత్తనాలు విత్తినరైతన్న రెండు వారాలుగా వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఆలస్యంగా వచ్చిన నైరుతి రుతుపవనాల వల్ల తేలికపాటి వర్షాలు కురవడంతో రైతన్న సంతోషం వ్యక్తం చేస్తూ పొలం పనుల్లో బిజీ అయ్యాడు. గత యాసంగిలో మండలంలో 20 వేల ఎకరాలలో పత్తిసాగు, 750 ఎకరాలలో కంది పంట, 114 ఎకరాలలో ఆముదం పంట సాగు చేశారని ఈ సారి యాసంగిలో అంతే మొత్తంలో సాగు చేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి నైరుతి రుతుపవనాల రాకతో రైతన్న పొలం పనులలో బిజీ అయ్యాడు.

## నేడు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి రాక

**కోయిల్‌కొండ, జూన్ 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో వెలసిన శ్రీ ఆది ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి హాజరుకానున్నారని కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కోయిల్‌కొండకు గ్రామస్తులు, మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.

## కార్యకర్తకు ప్రమాదభీమా చెక్కు అందజేత

**చిన్నచింతకుంట, జూన్ 24 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్త కుటుంబానికి ప్రమాద భీమా చెక్కును స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన పద్మమ్మ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శనివారం గ్రామంలోని కార్యకర్త ఇంటికి వెళ్లి పద్మమ్మ భర్త వెంకటయ్యగౌడ్‌కు రెండు లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేశారు. చిన్న వడ్డెమాన్ గ్రామానికి చెందిన భాగ్యమ్మకు 18 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. పార్టీకి చెందిన కార్యకర్తల కుటుంబాలకు భారత రాష్ట్ర సమితి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

